## క్లుప్తంగా

### మద్యం దుకాణాల్లో తనిఖీలు



తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని మద్యం దుకాణాలలో ఎక్సైజ్ అధికారులు శనివారం తనిఖీలు నిర్వహించారు. ఎక్సైజ్ సీఐ వేమా రాజశేఖరరావు ఆధ్వర్యంలో.. దుకాణాలలోని పర్మిట్లు, రిజిస్ట్రేషన్లు, స్టాక్, మద్యం విక్రయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గంగారంలోని ఓ మద్యం దుకాణంలో స్టాక్ రిజిస్టర్ సక్రమంగా నిర్వహించకపోవడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై అల్లూరి సీతారామరాజు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

### 30మందిపై బైండోవర్ కేసులు

ముదిగొండ: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30మంది నాయకులను తహసీల్దార్ రామారావు ఎదుట శనివారం బైండోవర్ చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

### 29న ముస్లింల ఐక్యవేదిక సమావేశం



మాట్లాడుతున్న మహమ్మద్

మధిర: ఈ నెల 29న మధిర వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉదయం 9 గంటల నుంచి నిర్వహించనున్న ముస్లింల ఐక్యవేదిక సమావేశాన్ని విజయవంతం చేయాలని షేక్ మహమ్మద్, గౌసుద్దీన్, కరీం తెలిపారు. శనివారం స్థానిక రాయపట్నం రోడ్డులోని మసీదులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ముస్లింల సమస్యలపై సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జమీర్, ఎస్కే గాలిబ్ తదితరులు పాల్గొన్నారు.

### చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి

ఎర్రుపాలెం: సీపీఎం కార్యకర్త యర్రబోయిన నాగేశ్వరరావుపై దాడి చేసి హతమార్చిన వారిపై పోలీసులు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. రాజులదేవరపాడు గ్రామంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలో నెలకొన్న అంతర్గత సమస్యలను పార్టీకి, స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్కకు ఆపాదించడం సరికాదన్నారు. ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్వర రెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డి, నరసింహారావు, కృష్ణారావు, రాజీవ్ గాంధీ, లక్ష్మణరావు, శ్రీనివాసరావు, జానీభాషా, అనురాధ, బోసు, జమలయ్య, సంజీవరెడ్డి, బాబురావు తదిరులు ఉన్నారు.

### ఇండియన్ నేవీలో ఉద్యోగానికి ఎంపిక



మణికంఠను సన్మానిస్తున్న గ్రామస్తులు

తల్లాడ: మండలంలోని మల్సూర్‌తండా గ్రామానికి చెందిన భూక్యా మణికంఠ ఇండియన్ నేవీలో ఉద్యోగానికి ఎంపికయ్యాడు. గత జూలై నెలలో నిర్వహించిన అగ్నివీర్ ఎంపికల్లో ఆయన ప్రతిభ కనబర్చగా ఉద్యోగానికి ఎంపికైనట్లు సమాచారం అందింది. రామయ్య డిఫెన్స్ అకాడమీలో డిగ్రీతో పాటు డిఫెన్స్ కోర్స్ ప్రథమ సంవత్సరం చదువుతున్న మణికంఠను శనివారం గ్రామంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ రామయ్య, శ్రీనివాస్‌తోపాటు మాలోత్ లింగయ్య, ఎంపీటీసీ మోహన్, రఫీ పాల్గొన్నారు.

### నియామకం..

ఎర్రుపాలెం: కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఎన్నికల మీడియా కమిటీ ఇన్‌చార్జ్‌లుగా మండలకేంద్రానికి చెందిన మల్లెల లక్ష్మణరావు, రాజులదేవరపాడు గ్రామానికి చెందిన బండారు నర్సింహారావులను నియమించినట్లు కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరిని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమకు అప్పగించిన బాధ్యతను విధిగా నెరవేరుస్తామని తెలిపారు.

# పైసలతోనే పని..!



ముదిగొండలోని తహసీల్దార్ కార్యాలయం

- తహసీల్‌లో సిబ్బంది చేతివాటం
- సర్టిఫికెట్ల కోసం ప్రదక్షిణలు
- లబోదిబో మంటున్న రైతులు
- తీరుమారని అధికారులు

**సర్టిఫికెట్ ఏదైనా కానీ.. పైసలిస్తేనే ఇక్కడ ఫైల్ కదులుద్ది, లేదంటే నెల రోజులు తిర గాల్సిందే.. తొందరగా కావాలంటే రూ.వేలల్లో డబ్బులు చెల్లించాల్సిందే. ఇది ఖమ్మం జిల్లా ముదిగొండ తహసీల్‌లో నిత్యం జరుగుతున్న తంతు.**

ముదిగొండ: మండల తహసీల్‌లో విద్యార్థుల సర్టిఫికెట్లకు సంభందించి ఆదాయం, కులం, లోకల్‌ఏరియా, పుట్టిన, మరణ, ఫ్యామిలీమెంబర్, లీగలేర్, అగ్రికల్చర్ ఇన్‌కం సర్టిఫికెట్లకు భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇక్కడ పైరవీలు పనిచేయవు, పైసలిస్తేనే పని సులువుగా అవుతుందని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. వివిధ సర్టిఫికెట్లకు కోసం వచ్చే వారు నారకయాతన పడుతున్నారు.

**ఆగని చేతివాటం..**

పలుమార్లు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్తే.. ఆయన వెంటనే అక్రమార్కులపై చర్యలు తీసుకున్న సందర్భాలు చాలానే ఉన్నాయి. ఇంత జరుగుతున్న అదే పనిగా చేతివాటం మాత్రం ఆగటం లేదు. రూ.వంద కాదు, ఐదు వందలు కాదు, ఏకంగా ఐదు వేల నుంచి, రూ.పదివేల వరకు సర్టిఫికెట్ల రేటు పలుకుతుంది. నూతనంగా వచ్చిన వీఆర్‌ఏల స్థానంలో జూనియర్ అసిస్టెంట్లు ఆరుగురు స్థానికులే ఇక్కడ పనిచేస్తున్నారు. వీరికి స్థాన చలనం కాక పోవడంతో తహసీల్‌లో వివిధ పనుల నిమిత్తంపై అధికారులు సూచనమేరకు రెండో స్థాయి అధికారులు వాడుకుంటున్నారు.

**మొరపెట్టుకుంటున్న బాధితులు..**

- గత రెండు నెలల క్రితం వనంవారికిష్టాపురానికి చెందిన ఓ రైతు తనకు వ్యవసాయ ఆదాయ సర్టిఫికెట్ కోసం వస్తే అతనికి ఐదు సంవత్సరాల పహాణి కావాలంటే.. సంవత్సరానికి రూ.500ల చొప్పున ఐదు సంవత్సరాలకు రూ.2,500లు చెల్లించాలి. లేదంటే తహసీల్ చుట్టు ప్రదక్షిణలు చేయాలి.
- అగ్రికల్చర్ ఇన్‌కం సర్టిఫికెట్‌కు మొత్తం రూ.7వేలు చెల్లించానని ఓ రైతు వాపోయాడు.
- న్యూలక్ష్మీపురానికి చెందిన ఓ వ్యక్తి ఈ నెల 7న ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌కోసం దరఖాస్తు చేసుకుంటే.. ఇప్పటికీ అతను తహసీల్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నాడు. లాభం లేదని తహసీల్దార్‌కు మొరపెట్టుకుంటే.. వెంటనే సిబ్బందిని పిలిచి ఇలాంటి సర్టిఫికెట్లు ఆపకూడదని.. వెంటనే ఇవ్వాలని మందలించాడు. అయినా మరో వారం పట్టిందని ఆ వ్యక్తి ఆవేదన చెందాడు. తన తండ్రికి వచ్చిన రైతు రుణమాఫీ వెనక్కి పోతుందేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు.

**సకాలంలో అందజేయాలి..**



ప్రభుత్వ అధికారులు పబ్లిక్‌కి సర్వీస్ చేయాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదు. పనులు చేయకపోతే పైస్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తాం. రైతులను అన్ని సర్టిఫికెట్లు సరైన టైంలో ఇవ్వకపోతే వారి అవసరాలకు ఇబ్బందికరంగా ఉంటాయి. సకాలంలో రైతులకు, విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకపోతే ఆందోళనలు చేస్తాం.
– బట్టు పురుషోత్తం, సీపీఎం మండల కార్యదర్శి, ముదిగొండ

**చర్యలు తీసుకుంటాం..**



దరఖాస్తుదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే సర్టిఫికెట్లు అందేలా చూస్తానన్నారు. సిబ్బంది దరఖాస్తుదారులను డబ్బులు అడిగితే వెంటనే తనకు సమాచారం అందించాలని, అట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.
– రమారావు, తహసీల్దార్, ముదిగొండ

**16 మంది రైతుల ఖాతాల్లో జమ..**

ముదిగొండ మండలంలో మరణించిన మొత్తం 16మంది రైతులు ఖాతాల్లో రైతు రుణమాఫీ జమ అయింది. దానికి సంబంధించిన లిస్టు కలెక్టర్‌కు అందించడం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారి మందుల రాధ సాక్షికి తెలిపారు. ఈ మేరకు రైతులు తమ కుటుంబ సభ్యుల మరణ ధ్రువీకరణ పత్రాలు, లాయర్ అపడవిట్లు, అన్ని ఆధారాలతో ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ల కోసం పరుగులు పెడుతున్నారు.

## అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



పార్టీలోకి ఆహ్వానిస్తున్న భట్టి, తుమ్మల

చింతకాని: తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క పేర్కొన్నారు. మండల పరిధిలోని వందనం గ్రామంలో శనివారం రాత్రి బీఆర్‌ఎస్ పార్టీ నుంచి ఆవుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 150 కుటుంబాలు మల్లు భట్టివిక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో భట్టి, తుమ్మల మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 74 నుంచి 78 స్థానాలను గెలుచుకుని అధికారంలోకి రాబోతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, నాయకులు మడుపల్లి భాస్కర్, కూరపాటి కిషోర్, కన్నెబోయిన గోపి, కొప్పుల గోవిందరావు, బందెల నాగార్జున్, కంచం కోటేశ్వరరావు, పాశం సంజీవ రెడ్డి, ఆవుల ఆయితంరాజు, షేక్ సోందుమియా, వద్దండు సాహెబ్, పెంట్యాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల త్యాగాలు మరువలేనివి

సత్తుపల్లి: పోలీసుల త్యాగాలు మరువలేనివని 15వ బెటాలియన్ కమాండెంట్ పి.వెంకట్‌రాములు అన్నారు. శనివారం గంగారం గ్రామంలో బెటాలియన్ అధికారులు శాంతిర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజ రక్షణ కోసం అశువులు బాసిన పోలీసు అమరవీరులకు స్మరించడం ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల ఆత్మశాంతి కోసం ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సహాయ దళాధిపతులు ఎం.ఉదయ్‌కుమార్, ఎం.ఉదయ్‌భాస్కర్, ఆర్.నాగేశ్వరరావు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



శాంతిర్యాలీ నిర్వహిస్తున్న బెటాలియన్ అధికారులు

## 'తానా' సేవలు అభినందనీయం

మధిరరూరల్: మాటూరు హైస్కూల్ అభివృద్ధికి కృషి చేస్తున్న తానా ఫౌండేషన్ వారి సేవలు అభినందనీయమని ఎంఈఓ వై.ప్రభాకర్ తెలిపారు. సామినేని రాధమ్మ జ్ఞాపకార్థం మాటూరు హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన సామినేని ఫౌండేషన్ నీటిశుద్ధి కేంద్రాన్ని శనివారం సామినేని ఫౌండేషన్ అధ్యక్షులు సామినేని రవి, నాగేశ్వరరావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ.. తానా ఫౌండేషన్ ద్వారా నిరుపేద ప్రతిభా విద్యార్థులకు సైకిల్స్, ల్యాప్‌టాప్‌లు, స్కూల్ బ్యాగ్‌లు, ప్రభుత్వ పాఠశాలలకు ఫర్నిచర్ అందిస్తున్నారని తెలిపారు. వారి సేవలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం సామినేని రవి మాట్లాడుతూ.. ప్రతిభా విద్యార్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు అందిస్తామన్నారు. అలానే పాఠశాల హెచ్ఎం శ్రీహరి మాట్లాడుతూ ఫ్లోరైడ్ వాటర్ తాగలేక ఇబ్బంది పడుతుండడంతో ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు, మాటూరుపేట పాఠశాల హెచ్ఎం ఇబ్రహీంలు పరిస్థితిని ఫౌండేషన్‌వారికి తెలపారు. వెంటనే వారు స్పందించి నీటి శుద్ధి కేంద్రాన్ని అందించి తాగునీటి సమస్య తీర్చారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ శశాంక్, అంకం ప్రవీణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నీటిశుద్ధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సామినేని రవి

## కార్మికుల సమస్యలు మీకు పట్టవా ?



మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్

పెనుబల్లి: దేశ జీడీపీ వృద్ధి కోసం అనునిత్యం కృషి చేస్తున్న కార్మికుల సమస్యలు పాలక ప్రభుత్వాలకు పట్టవా అని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ ప్రశ్నించారు. శనివారం పెనుబల్లి సప్తపది ఫంక్షన్ హాల్‌లో జరిగిన సీఐటీయూ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్, బీజేపీ తోడు దొంగలని, చీకటి ఒప్పందం చేసుకొని దేశ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. కార్మికుల సమస్యలు పట్టించుకునే వారికే పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్, మల్లూరు చంద్రశేకర్, మస్తాన్ వెంకటేశ్వరరావు, శేషయ్య, శరత్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### అయ్యప్ప మాలధారులకు భిక్ష

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని జేవీఆర్ పార్క్ సమీపంలోని శ్రీ హరిహరాత్మజ అయ్యప్పస్వామి దేవాలయంలో శనివారం కాంగ్రెస్ నాయకుడు తోట గణేష్ తన పుట్టిన రోజు సందర్భంగా అయ్యప్ప దీక్ష మాలధారులకు భిక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వహకులు అమర లింగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలారాణి, మల్లిఖార్జునశర్మ, నాగేశ్వరరావు, శివ కుమార్, ప్రసాదదాతలు తిరులమరావు, శ్రీనివాస రావు, బాబూ రావు, గురుస్వాములు పాల్గొన్నారు.

### రంగాపురంలో ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పర్యటన



గౌరీశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీ నామా, ఎమ్మెల్సీ తాతా మధు

తల్లాడ: మండలంలోని రంగాపురం గ్రామంలో శనివారం ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఎమ్మెల్సీ తాతా మధులు పర్యటించారు. ఈ సందర్భంగా కట్టా గౌరీశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నారాయణపురంలో తల్లపురెడ్డి వెంకట్‌రెడ్డి భౌతిక కాయాన్ని ఎమ్మెల్యే సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపీపీ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ ప్రమీల, వైరా ఎఎంసీ వైస్ చైర్మన్ భద్రరాజు, చలపతిరావు పాల్గొన్నారు.

### ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి చేయాలి

కొణిజర్ల: ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు పాపగంటి నాగభూషణం అన్నారు. శనివారం కొణిజర్ల ఎస్సీ కాలనీ పార్టీ మండల కమిటీ సమావేశం కిన్నెర వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ నిర్ణయాలకు కార్యకర్తలు కట్టుబడి ఉండాలన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికలలో ఎస్సీ రిజర్వేషన్‌కు ఏ పార్టీ హామీ ఇస్తుందో వారికే తమ మద్దతు ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు చిన్ని కృష్ణ, కోట శ్రీనివాససరావు, ప్రదీప్‌కుమార్, గొడ్డుగొర్ల నాగయ్య, గొడ్డుగొర్ల శ్రీను, వెంకటేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేద కుటుంబానికి బియ్యం పంపిణీ



బియ్యం పంపిణీ చేస్తున్న నాయకులు

కారేపల్లి: మండలంలోని సామ్యతండా గ్రామానికి చెందిన అజ్మీర బూరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా.. బాధిత నిరుపేద కుటుంబానికి వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు బియ్యం అందిచారు. కార్యక్రమంలో మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండీ హనీఫ్, బీఆర్‌ఎస్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, ప్రసాద్, లచ్చిరాం, మోతిలాల్ పాల్గొన్నారు.

### వృద్ధులు, దివ్యాంగుల గుర్తింపు

ముదిగొండ: మండలంలోని మాధాపురం, యడవల్లి, యడవల్లిలక్ష్మీపురం, కట్టకూరు గ్రామాల్లో ఎంపీడీఓ అశోక్, ఎంపీఓ సూర్య నారాయణలు శనివారం పర్యటించారు. ఎన్నికల సందర్భంగా ఆయా గ్రామాల్లో వయోవృద్ధులు, దివ్యాంగులను గుర్తించారు. 84సంవత్సరాలు వయస్సుపై బడిన వృద్ధుల వివరాలను వారు సేకరించారు.

## బీఆర్‌ఎస్‌కు కార్యకర్తలే బలం

వైరా: బీఆర్‌ఎస్ పార్టీకి బలం, ధైర్యం కార్యకర్తలేనని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు తెలిపారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని బూత్ కమిటీ సభ్యుల సమీక్షా సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ప్రతీ కార్యకర్త సీఎం కేసీఆర్ అమలుచేసిన పథకాలు, పార్టీ మేనిఫెస్టోను ఇంటింటింటికీ వెళ్లి వివరించాలని సూచించారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ మాట్లాడుతూ కార్యకర్తలందరూ బేదాభిప్రాయాలు విడనాడి ఐక్యంగా ముందుకు సాగాలని తెలిపారు. రైతుబంధు, దళిత బంధు వంటి పథకాలను అడ్డుకునేలా ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ముళ్లపాటి సీతారాములు, కట్టా కృష్ణార్జునరావు, పసుపులేటి మోహనరావు, బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, లాల్ మహ్మద్, కనకదుర్గ, నాగేశ్వరరావు, పావని, విశ్వేశ్వరరావు, వేణు, సునీత, పవిత్రకుమారి, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ నాగేశ్వరరావు

## సీఎం సభను విజయవంతం చేయాలి

తల్లాడ: నవంబర్ 1న కల్లూరులో జరిగే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. మండలంలోని మల్లవరం గ్రామంలో శనివారం జరిగిన మండల ముఖ్య కార్యకర్త సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో సత్తుపల్లి అసెంబ్లీ నుంచి మళ్లీ తనను గెలిపించాలని, దినికై ప్రతీ కార్యకర్త, నాయకుడు సైనికుడిలా పని చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో ఇప్పటి వరకు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, జెడ్పీటీసీ దిరిశాల ప్రమీల, దుగ్గిదేవర వెంకట్‌లాల్, జీవీఆర్, ఓబుల సీతారామిరెడ్డి, శీలం కోటారెడ్డి, కోసూరి నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

## బీఆర్‌ఎస్ నాయకుల విస్తృత ప్రచారం



బీఆర్‌ఎస్ కరపత్రాలతో బీఆర్‌ఎస్ నాయకులు

కల్లూరురూరల్: నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ.. బీఆర్‌ఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. శనివారం మండలంలోని చిన్నకోరుకొండి, చండ్రుపట్ల, ఎర్రబోయినపల్లి, పాయపూర్, కల్లూరు, ముచ్చవరం, వీఎస్‌పురం, చెన్నూరు, క్రిష్ణయ్య బంజరు, పుల్లయ్య బంజరు, లోకవరం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి బీఆర్‌ఎస్ కరపత్రాలను అందించి వివరించారు. బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి జరుగుతుందన్నారు. నవంబర్ ఒకటిన జరిగే సీఎం సభకు ప్రతి ఒక్కరు హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమితి కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, సర్పంచ్‌లు వెంకటరెడ్డి, సింగిసాల పద్మప్రసాద్, నామారాధమ్మ, పలెపు లక్ష్మీకాంతమ్మ, నందిగామ ప్రసాద్, గొల్లమండల ప్రసాద్, కాటంనేని వెంకటేశ్వరావు, తోట కనకారావు తదితరులు పాల్గొన్నారు.

**తల్లాడలో..**



తల్లాడలో బీఆర్‌ఎస్ మేనిఫెస్టోను వివరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

తల్లాడ: తల్లాడలో శనివారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకు తిరిగి.. బీఆర్‌ఎస్ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. మరోమారు ఎమ్మెల్యే సండ్రను ఆదరించారని కోరారు. కార్యక్రమంలో వైరా ఎఎంసీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు, జీవీఆర్, గుండ్ల వెంకటి, చల్లా నాగులు, రఘు, దూపాటి నరేష్‌రాజు, గోవిందరావు, శివ పాల్గొన్నారు.

## బీజేపీకి బీ టీమ్‌గా బీఆర్‌ఎస్..

మధిర: బీఆర్‌ఎస్‌కు వేసిన ప్రతి ఓటు బీజేపీకి వెళుతుందని, బీజేపీకి బీ టీమ్‌గా బీఆర్‌ఎస్ మారిందని కాంగ్రెస్ పార్టీ యువనేత మల్లు సూర్య విక్రమాదిత్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మధిర పట్టణంలోని ముస్లిం కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్లు భట్టి విక్రమార్కను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతిఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేయాలన్నారు. ముస్లిం కాలనీలో కాంగ్రెస్ పార్టీ హయంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లు, మెటల్ రోడ్లు తప్ప గత తొమ్మిది సంవత్సరాలుగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. ప్రభుత్వం ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి మోసం చేసిందని ఆరోపించారు. తెలంగాణ బిడ్డల బంగారు భవిష్యత్ కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.



ఓటు అభ్యర్థిస్తున్న మల్లు సూర్య విక్రమాదిత్య

## క్రిస్టియన్లు చైతన్యవంతులు కావాలి



సంగీతపాల్‌ను సత్కరిస్తున్న దృశ్యం

సత్తుపల్లిటౌన్: దేశంలో, రాష్ట్రంలో క్రిస్టియన్లను ఆదుకునే ప్రభుత్వాలు రావాలని నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యామ్‌పాల్ అన్నారు. శనివారం సత్తుపల్లిలోని ఎస్ఎఫ్ఐ ప్రార్థనా మందిరంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రిస్టియన్లు ఐక్యంగా ఉండాలని కోరారు. అనంతరం ఎన్‌సీసీ జాతీయ కార్యదర్శిగా సంగీతపాల్‌ను నియమించారు. దీంతో ఆయనను ఇన్‌సీసీ జనరల్ సెక్రటరీగా సిల్వియా జయదీప్ నంబూరి, జాతీయ ఉపాధ్యక్షురాలు బ్రయతీ బ్యూలా, డాక్టర్ మట్టా రాగమయి లు సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు అలవాల కరుణాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసుదాసు, కో–ఆర్డినేటర్ దేవసహాయం, సత్యానందం, జాన్ మార్క్, వరప్రసాద్, రవికిరణ్, సుందర్‌రావు, మాథ్యూస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

పీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను శనివారం అన్ని మండలాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు, ఫంక్షన్‌హాళ్లలో కాంగ్రెస్ నాయకులు, అభిమానులు కేక్‌కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలుచోట్ల రక్తదానాలు, అన్నదానాలు నిర్వహించారు. అనంతరం పొంగులేటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకుంటూ వారి ప్రేమాభిమానం పొందుతున్న ప్రజానాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



వైరా: కేక్ తినిపిస్తున్న మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్



సత్తుపల్లి : కేక్ కట్‌చేస్తున్న కాంగ్రెస్ నాయకులు మువ్వా విజయ్‌బాబు, కొండూరు సుధాకర్ తదితరులు



మధిర: రక్తదానం చేస్తున్న డాక్టర్ కోట రాంబాబు